క్లుప్తంగా

అందుబాటులో ఉంటా



అచ్చంపేట రూరల్/దోమలపెంట/మన్ననూరు: ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. కార్తీక సోమవారం సందర్భంగా శ్రీశైల ఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వర క్షేత్రంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హామీలను నెరవేర్చుతానని బాండు పేపర్‌పై లిఖిత పూర్వకంగా రాశారు. అలాగే అచ్చంపేటలోని మూడో వార్డులో మాజీ ఎంపీ మంద జగన్నాథంతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వంశీకృష్ణకు మద్దతుగా దోమలపెంటలో జెడ్పీటీసీ అనురాధ రోడ్‌షో నిర్వహించారు. మన్ననూర్ గ్రామంలోని శ్రీశైలం–హైదరాబాద్ ప్రధాన రహదారిలో మాజీ ఎంపీ మంద జగన్నాథంతో కలిసి వంశీకృష్ణ ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కపిలవాయి చంద్రమోహన్, రాజేందర్, సిద్దిఖ్, లచ్చునాయక్, ఖదీర్, శారద, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమం



అచ్చంపేట రూరల్: బీఆర్‌ఎస్‌తోనే ముస్లింల సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మైనార్టీలకు షాదీ ముబారక్, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసి ఉచిత విద్యను అందిస్తుందని గుర్తుచేశారు. అనంతరం మత పెద్ద హజ్రత్ సయ్యద్ ఆలే ముస్తఫా ఖాద్రీ ఉర్ఫ్ అలీ పాషా సాహెబ్ మాట్లాడుతూ మైనార్టీలను గుర్తించింది కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. వచ్చే ఎన్నికల్లో గువ్వల బాలరాజుకు మద్దతుగా మైనార్టీలు ఉండాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహాగౌడ్, మనోహర్, అమీనోద్దీన్, మైనార్టీ నాయకులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఒక్కసారి అవకాశం ఇవ్వండి



వెల్దండ: ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే కల్వకుర్తి అభివృద్ధికి కృషి చేస్తానని బీజేపీ అభ్యర్థి ఆచారి అన్నారు. సోమవారం కేస్లీతండా, కొత్తతండా, మర్రిగుంతతండా, మైసమ్మ పల్లుతండా, గొల్లోనిపల్లి, కొట్ర గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్లుగా కల్వకుర్తి ప్రాంత సమస్యలపై పోరాటం చేస్తున్నానని పేర్కొన్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా పోటీచేస్తే ఓటమి చెందానని, ఒక్కసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయా పార్టీలకుచెంది నాయకులు బీజేపీలో చేరారు. శేఖర్‌రెడ్డి, బాలస్వామి, జంగయ్యయాదవ్, బాలకృష్ణ ఉన్నారు.

ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తా



తాళ్లపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

కందనూలు/తెలకపల్లి: కాంగ్రెస్ పార్టీ కర్ణాటక రాష్ట్రంలో ఇచ్చిన గ్యారంటీలకే దిక్కు లేదని, తెలంగాణలో ఎలా ఇస్తారని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ప్రశ్నించారు. బిజినేపల్లి మండలంలోని వట్టెం, గంగారం, కొట్టలగడ్డ గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లికి గంజి పోయనోడు, చిన్నమ్మకు బంగారు గాజులు ఇప్పిస్తా అన్నట్లుగా కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయన్నారు. సేవ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు.

బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం

తెలకపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి మద్దతుగా బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన నిర్వహిస్తున్న మహిళా గర్జనకు మహిళలు అధికసంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

మూడోసారి ఆశీర్వదించండి

మూడోసారి ఎమ్మెల్యేగా ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తానని మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. తెలకపల్లి మండలంలోని తాళ్లపల్లి, రాకొండ గ్రామాల్లో ఆయన ప్రచారం చేశారు. దళితబంధు, బీసీబంధు, రైతుబంధు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఆదర్శంగా నిలిచాయన్నారు. సీఎం కేసీఆర్‌తోనే పేదల సంక్షేమం సాధ్యమన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నాగం శశిధర్‌రెడ్డి, బైకాని శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



గంగారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి



గడ్డంపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

బీజేపీతోనే రాష్ట్రం సుభిక్షం



కోడేరులో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి ఎల్లేని సుధాకర్‌రావు

కొల్లాపూర్/కోడేరు: బీజేపీతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని కొల్లాపూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎల్లేని సుధాకర్‌రావు అన్నారు. సోమవారం కొల్లాపూర్, ఎల్లూరు గ్రామాల్లో ప్రచార ర్యాలీల్లో ఆయన పాల్గొన్నారు. బీజేపీని గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధి కోసం చేపట్టబోయే కార్యక్రమాల గూర్చి వివరించారు. కొల్లాపూర్‌కు 167కే జాతీయ రహదారి తీసుకొచ్చానన్నారు. ఎమ్మెల్యేగా ఆదరిస్తే కొల్లాపూర్‌కు రైల్వేలైన్, పారిశ్రామిక జోన్ తీసుకొస్తానన్నారు.

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా..

ఒకసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎల్లేని సుధాకర్‌రావు అన్నారు. కోడేరు మండల కేంద్రంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే పరిశ్రమలు ఏర్పాటు చేసిన నిరుద్యోగ సమస్య లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రవీందర్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు పుల్లయ్య, రఘు, బాలపీరు, మంగళి శేఖర్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు పుస్తకాలు, మైక్‌సెట్ వితరణ

కల్వకుర్తిరూరల్: మండలంలోని తర్నికల్ పాఠశాలకు అదే గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ పుస్తకాలు, మైక్‌సెట్‌ను సోమవారం అందజేశారు. గ్రామానికి చెందిన వ్యాపార వేత్త కృష్ణారెడ్డి, పాఠశాలకు రూ.18వేల విలువైన వైర్‌లెస్ మైక్‌సెట్, రూ.10 వేల విలువైన పుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు అండగా నిలిచేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. దాత కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యతో ఏదైనా సాధించగలుగుతామన్నారు. రాబోయే రోజుల్లో మరింత సహకారం అందిస్తామని చెప్పారు.

నిరుద్యోగుల బైక్ ర్యాలీ

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో నిరుద్యోగ బైక్ ర్యాలీని ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నోటిఫికేషన్లు వేయకుండా నిరుద్యోగులను ఇబ్బందులకు గురి చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

కేసు నమోదు

ఉప్పునుంతల: మండల కేంద్రంలో సోమవారం గ్రామానికి చెందిన ఎం అంజనేయులు మద్యం బాటిళ్లు తరలిస్తూ పట్టుబడినట్లు ఏఎస్‌ఐ అంజయ్య తెలిపారు. అతని వద్ద నుంచి రెండు కాటన్ల బీరు బాటిళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఏఎస్‌ఐ పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం



నాగర్‌కర్నూల్‌లో బాండ్ పేపర్ చూపుతున్న కాంగ్రెస్ అభ్యర్థి రాజేష్ రెడ్డి



గౌరారంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బండ పర్వతాలు

కందనూలు/తెలకపల్లి: కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తానని నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వర దేవాలయంలో ఆయన ప్రమాణం చేసి, బాండ్ పేపర్ రాసిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్యారంటీ పథకాల అమలుకు బాండ్ గ్యారంటీ ఇస్తున్నట్లు రాసి చూపించారు.

అండగా ఉంటా..

ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే ప్రజలకు అండగా ఉంటానని కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలకపల్లి మండల కేంద్రంలో ఆయన రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, పింఛన్ల పెంపు, ఉద్యోగాల కల్పన కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు సుమిత్ర, తాడూరు జెడ్పీటీసీ రోహిణి, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ ఎంపీటీసీ కావేరీ, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాజేష్‌రెడ్డి మద్దతుగా..

తెలకపల్లి మండలంలోని గౌరారంలో మాజీ ఎంపీపీ బండ పర్వతాలు ఆధ్వర్యంలో కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిక్కు సాయబ్,రాజారెడ్డి, రవికుమార్,నాగరాజు, శ్రీనివాసులు, హరీష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలు నమ్మొద్దు



కల్వకుర్తిరూరల్/వెల్దండ: కాంగ్రెస్ హామీలు నమ్మొద్దని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కోరారు. సోమవారం తిమ్మరాసిపల్లి, జంగారెడ్డిపల్లి, ఎల్లికల్, ఎల్లికల్ తండా, రఘుపతిపేట, రామగిరి, తర్నికల్, తాండ్ర గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. అదేవిధంగా వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్రఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మద్దతు ఇవ్వాలని కోరారు. ఎంపీపీలు మనోహరా చెన్నకేశవులు, విజయ, వైస్ ఎంపీపీ గోవర్ధన్, శాంతి, సర్పంచ్‌లు, తదితరులు ఉన్నారు.

మరోసారి మోసపోవద్దు



కొల్లాపూర్/ కోడేరు: ఎన్నికల్ల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు కొల్లాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జూపల్లి కృష్ణారావుకు మద్దతుగా కొల్లాపూర్, కోడేరులో ర్యాలీ నిర్వహించారు. జూపల్లి కృష్ణారావుకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. బీఆర్‌ఎస్ హామీలు నమ్మి మరోసారి మోసపోవద్దని వివరించారు. పగిడాల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొత్తరామ్మోహన్‌రావు, అబ్దుల్ ఖరీం, జగదీశ్వర్‌రావు, రామకృష్ణ, ఖానాపూర్ కుర్మయ్య, రాజు, బాబు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



కొత్తకోట రూరల్: మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల పట్టణంలో ఈనెల 26, 27 తేదీల్లో గౌడ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన 19వ జాతీయస్థాయి కరాటే పోటీల్లో కొత్తకోటలోని గాడ్స్ ఆన్ వారియర్స్ షోటోఖాన్ కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చి బంగారు, వెండి పథకాలు సాధించినట్లు క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన 1,200 మంది కరాటే విద్యార్థులు పాల్గొనగా తమ అకాడమీకి చెందిన 30మంది విద్యార్థులు కుమితే విభాగంలో పాల్గొని బంగారు, వెండి పథకాలు సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థులకు నిర్వాహకులు అశ్వక్ బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్లు ఎండీ జాఫర్, సాధిక్, హరీష్‌యాదవ్, ఇంతియాజ్ తదితరులు ఉన్నారు.

ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు



గోపాల్‌పేట: తాడిపర్తి, గోపాల్‌పేటలో పోలీసులు సోమవారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30న జరగబోయే ఎన్నికల్లో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో వారి ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

వీపనగండ్ల: ఎన్నికల నియమావళిని అనుసరించి ఈ నెల 30వ తేదీన జరగనున్న ఎన్నికల కోసం మండలంలోని ప్రజలు సహకరించాలని ఎస్‌ఐ రవి ప్రకాశ్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఖిల్లాఘనపురం: మండలంలోని సోళీపురం, కమాలోద్దీన్‌పూర్ గ్రామాల్లో సోమవారం ఎస్‌ఐ శ్రీహరి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. త్వరలో ఎన్నికలు జరగనున్నందున ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెంచడంతో పాటుగా ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు గాను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశం మేరకు గ్రామాల్లో కూడ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు ఎస్ తెలిపారు.

నిరుపయోగంగా ప్రభుత్వ భవనాలు



శిథిలావస్థకు చేరిన సమాఖ్య భవనం



శిథిలావస్థకు చేరిన హౌసింగ్ కార్యాలయం

తాడూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయాల ఆవరణలో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన ప్రభుత్వ భవనాలు నిరుపయోగంగా మారాయి. దాదాపు దశాబ్దం కిందట రూ.7 లక్షలకు పైగా వెచ్చించి నిర్మించిన మహిళ సమాఖ్య భవనం, హౌసింగ్ కార్యాలయాలు నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుకున్నాయి. ప్రజాధనం దుర్వినియోగం కావడమే కాకుండా ఆ భవనాలను ఏ లక్ష్యంతో నిర్మించారో ఆ లక్ష్యం నీరుగారుతోంది. అధికారులు వాటి నిర్వహణ గాలికి వదిలేశారు. సంబంధిత అధికారులు స్పందించి భవనాలను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి



సిర్సనగండ్లలో సామూహిక వ్రతాలు



లింగమయ్య స్వామి ఆలయంలో..

కందనూలు: కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని సీతారామ స్వామి దేవాలయంలో రమా సహిత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు శాస్త్రోక్తంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ఆవరణలోని శివాలయంలో భక్తులు అభిషేకాలు అర్చనలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్తీక మాస విశిష్టతను రామాలయ ప్రధాన అర్చకుడు కందాడై వరదరాజన్ అయ్యంగార్ వివరించారు. నిత్య విష్ణు సహస్రనామ పారాయణ కమిటీ సభ్యులు, సాయి భక్తులు భక్తి గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు అర్థం రవీందర్, గొల్ల రాములు, మల్లేష్, గిరి, శారద, సాయి భక్తులు, నిత్య విష్ణు సహస్ర పారాయణం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహిక వ్రతాలు, కుంకుమార్చనలు, తులసీ పూజలు, దీపాలు ఏర్పాటు చేశారు.

చారకొండ: మండలంలోని సిర్సనగండ్ల సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ దేరం రామశర్మ ఆధ్వర్యంలో ఆలయంలో సత్యానారాయణ స్వామి సాముహిక వ్రతాలు నిర్వహించారు. ఎంపీపీ నిర్మల విజేందర్ గౌడ్, ఈఓ రఘు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండలంలోని గోప్లాపూర్‌లో ఉసిరి చెట్టు దగ్గర సత్యనారాయణ వ్రతం, శివుడికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. వెంకటస్వామి రెడ్డి, ఆరుపల్లి పెద్ద రామకృష్ణారెడ్డి, వెంకట్‌నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మన్ననూర్: స్థానిక లింగమయ్య స్వామి ఆలయంలో అమ్రాబాద్ మండల జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ, వైస్ ఎంపీపీ ప్రణీత, సంబు శోభలు పూజలు నిర్వహించారు. ఆలయంలో కార్తీక దీపాలు వెలిగించి కుంకుమార్చనలు చేశారు. ఎంపీపీ శ్రీనివాసులు, ఎంపీటీసీలు రహీం, ఆలయ అర్చకుడు నర్సింహ్మ శాస్త్రి, పాల్గొన్నారు.

ఉమామహేశ్వరంలో భక్తుల రద్దీ



ఉమామహేశ్వరంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

అచ్చంపేట రూరల్: శ్రీశైల ఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వర క్షేత్రంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. ఆలయంలో మహిళలు పూజలు నిర్వహించి కార్తీక దీపాలు వెలిగించారు. సోమవారం కర్ణాటక, మహారాష్ట్రతోపాటు తెలంగాణలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా ఆలయానికి తరలివచ్చి దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్, ఈఓ శ్రీనివాసరావు, అర్చకులు వీరయ్యశాస్త్రి, సిబ్బంది రామకృష్ణ, కవికుమార్ పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో సత్యనారాయణ స్వామి వ్రతాలు చేస్తున్న భక్తులు

మైనార్టీల సంక్షేమానికి కృషి



ఎల్లూరులో ప్రచార ర్యాలీలో ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్: మైనార్టీల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం కొల్లాపూర్‌లోని మహెబూబ్ ఫంక్షన్‌హాల్‌లో ముస్లిం, మైనార్టీల ఆత్మీయ సమావేశానికి హర్షవర్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం రిజర్వేషన్ల అమలు ప్రక్రియకు ఎక్కడా విఘాతం కలగకుండా కేసీఆర్ చూశారన్నారు. మతపరమైన రిజర్వేషన్లు ఎత్తివేయాలని బీజేపీ ఎన్ని కుట్రలు చేశారని మండిపడ్డారు. కొల్లాపూర్‌లో తాను సొంతంగా ముస్లాంల కోసం ఖాదర్‌పాష దర్గా వద్ద షెడ్డు నిర్మించానని, ప్రభుత్వ నిధులతో ఈద్గా విస్తరణ, సీసీ రోడ్ల నిర్మాణం వంటి పనులు చేయించానన్నారు. సమావేశంలో మతీన్, జాఫర్, రుక్మద్దీన్, అహ్మద్‌ఘోరీ, ఖాజా, ఫయాజ్, కలీమ్, సలీమ్, ఎల్ఐసీ పాషతో పాటు పలువురు ఉన్నారు.

బీఆర్‌ఎస్ ప్రచారం

కొల్లాపూర్ మండలంలోని ఎల్లూరు, చింతలపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి పర్యటించారు. ఆయనకు పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. కారు గుర్తుకు ఓటేయాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. పట్టణంలో ఎంపీ రాములు, రంగినేని అభిలాష్‌రావు, కురువ విజయ్ బీరం హర్షవర్ధన్ రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు.

జూపల్లిని గెలిపిస్తే కొల్లాపూర్ ఆగం

ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి కృష్ణారావును గెలిపిస్తే కొల్లాపూర్ ఆగమైతదని మాజీమంత్రి నాగం జనార్దన్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన కొల్లాపూర్‌లో బీఆర్‌ఎస్ నేత రంగినేని అభిలాష్‌రావుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కేఎల్‌ఐ ప్రాజెక్టు డయాను 9 నుంచి 7 కు తగ్గించి రైతాంగానికి జూపల్లి అన్యాయం చేశారని మండిపడ్డారు. పాలమూరు ప్రాజెక్టు డిజైన్లలో మార్పులు చేయించి కొల్లాపూర్ రైతాంగానికి కష్టాల పాల్జేశారన్నారు. సమావేశంలో పోతుల వెంకటేశ్వర్లు, బాబురెడ్డి, కలీమ్, దర్వేష్ తదితరులున్నారు.

కొల్లాపూర్ రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా 70 లక్షల మంది రైతులకు యాసంగి సాగులో ఆసరాగా ఉంగే రైతుబంధును కాంగ్రెస్ నాయకులు నిలిచేలా చేశారని, కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి కృష్ణారావుకు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని తాళ్ల నరసింహాపురం, ఎల్లూరు గ్రామాలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కోడేరు: ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి అయిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని సోమవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు ర్యాలీ నిర్వహించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కొల్లాపూర్ అభివృద్ధి చెందాలంటే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యాపచెట్టు లాలు, ఆది కొమ్ము దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

పాన్‌గల్: మండలంలోని బుసిరెడ్డిపల్లికి చెందిన మాజీ సర్పంచ్ జనార్దన్‌గౌడుతో పాటు పలువురు, మాందాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మండల కేంద్రంలో రంగినేని అభిలాష్‌రావు, ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి, వెంకటయ్య నాయుడు, ప్రసాద్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంతో పాటు బాచారంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. రైతు సమన్వయ మండల అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేసేందుకు ఎన్నికల కమిషన్‌తో అనుమతులు తెచ్చుకుంటే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఫిర్యాదు చేయడంతో రైతులకు అన్యాయం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధిచెప్పాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మశన్న, మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య, మాజీ సర్పంచ్ నర్సింహా, రాజశేఖర్, కృష్ణయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

కల్వకుర్తి: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 28న సాయంత్రం 5 గంటలకు అన్ని పార్టీలు ప్రచారాలు, ర్యాలీలు, సమావేశాలు, మైక్ అనౌన్స్‌మెంట్లు నిలిపివేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీను నాయక్ సోమవారం ఒక ప్రకటనలో ఆదేశించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.